జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం, జనవరి 17, 2026 పేజీలు: 5








# పర్యాటక రంగానికి పెద్ద పీట

-హైలాండ్ అభివృద్ధి పనులు
-పెద్దగుట్ట పైన క్యాటేజీల పనిముట్లు
-మహర్దశ. రూ.47.44 కోట్లతో నిధులు
-చుట్టుముట్టు సముద్రము మధ్యలో హైలాండ్
-రియల్ ఎస్టేట్ బిజినెస్ పరిశ్రమలకు స్థావరాలు
-అంగరంగ వైభోగంగా మారబోతున్న మల్లేశ్వరం





**కొల్లాపూర్ జనవరి 16 ప్రజా జ్యోతి**
పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామం పక్కన సముద్రం మధ్యలో ఉన్న పెద్ద గుట్ట పైన కేటీజీల నిర్మాణం పనులు మొదలుపెట్టారు పెంట్లవెల్లి మండలానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మల్లేశ్వరం గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వ టూరిజంగా ప్రకటించారు. తెలంగాణలోని ఆ దీనికి మహర్దశ రూ.47.44 కోట్లతో అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వం పర్యటక రంగానికి పెద్దపీట వేసింది దీనిలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని మల్లేశ్వరం సమీపంలో ఉన్న కృష్ణానది మధ్యలోని దీవిని పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి సమదిజ్ఞమైనది,

-మిగతా 2లో..

## గోల్కొండలో అట్టహాసంగా ప్రారంభమైన హాట్
# ఎయిర్ బెలూన్ ఫెస్టివల్

-లాంఛనంగా ప్రారంభించిన మంత్రి జూపల్లి
-గగనతలంలో మంత్రి జూపల్లి సాహస యాత్ర
-సుమారు గంటన్నర పాటు 13 కిలోమీటర్లు విహరించిన మంత్రి
-రైడ్ గొప్ప అనుభూతిని ఇచ్చింది
-పర్యాటక రంగంలో కొత్త అధ్యాయం
-సంస్కృతి సాంకేతికతల సమ్మేళనం
-డెస్టినేషన్ తెలంగాణ బ్రాండ్ బలోపేతమే లక్ష్యం
-దేశీ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడమే ఉద్దేశ్యం
-పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

3 లో



## 18న సింగోటం లక్ష్మీ నరసింహస్వామి
# బ్రహ్మోత్సవాలు
రథోత్సవానికి ప్రత్యేక స్పెషల్ బస్సులు



2 లో

## ఊరూరా పుట్ట గొడుగుల్లా
# బెల్టు షాపులు

-24 గంటలు అందుబాటులో లిక్కర్,మద్యము
-గ్రామాల్లో పెరుగుతున్న అల్లర్లు,గొడవలు
ప్రభుత్వము కట్టడి చేయాలంటున్న మహిళలు



**మునిపల్లి, జనవరి 16 (ప్రజాజ్యోతి):** మునిపల్లి మండలములోనీ ఏ గ్రామములో చూసిన లిక్కర్ మద్యము ఏరులై పారుతుంది.కీరాణం షాపులు మొదలుకొని, టీ కొట్టుల వరకు రాత్రి పగలు అనే తేడా లేకుండా 24గంటలు మద్యము అమ్మకాలు జరుగుతున్నాయని ప్రజలు చెపుతున్నారు. మద్యము అమ్మకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నందున వయస్సుతో సంబంధం లేకుండా వృద్ధులు మొదలు కొని పిల్లలు,యువకులు సైతం మద్యము త్రాగటానికి అలవాటు పడుతున్నట్లుగా సర్వేలు చెపుతున్నాయి.

-మిగతా 2లో..

# పర్యాటక రంగానికి పెద్ద పీట



47.44 కోట్ల నిధులు కేటాయించింది ఈ మొత్తంలో దీవిలో ధాన్య కేంద్రం క్యాటజీలు స్విమ్మింగ్ పూల్ రెస్టారెంట్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు ఈ అభివృద్ధి వల్ల స్థానికులకు మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని స్థానికుల ఉపాధి కల్పించే అవకాశం ఎక్కువగా కనబడుతున్నాయి. అనంతరం పర్యాటకులకు ప్రకృతి ప్రేమికులను ఆలరించే చరిత్రక ఆధ్యాత్మిక ఆటవి ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి వీటిని సరైన పద్ధతిలో అభివృద్ధి చేస్తే రాష్ట్రానికి పర్యాటకుల సంఖ్య పెరగడం కాక రాష్ట్రానికి ఆదాయం కూడా భారీగా పెరుగుతుందని ఆలోచన చేసిన ప్రభుత్వశీ హైలాండ్ మల్లేశ్వరం గ్రామానికి రెండు కిలోమీటర్లు వేముకలకు రెండు కిలోమీటర్లు మాత్రము రెండు గ్రామాలకు రెండు కిలోమీటర్లు ఉంటుంది అలాగే కొల్లాపూర్ మండలం నుండి 15 కిలోమీటర్లు ఉంటుంది కృష్ణా నదిపై నిర్మించబోతున్న సిద్దేశ్వరం మల్లేశ్వరం ఐకాన్ వంతెన రెండు కొండల మధ్య నుంచి కేవలం కిలోమీటర్ దూరంలోనే ఈ దీవి ఉంటుంది పర్యాటికుల కోసం ఈ హైలాండ్లో అత్యధిక సౌకర్యాలు కల్పిస్తున్నారు పర్యాటికుల సంఖ్య పెరగడం మాత్రమే కాక మల్లేశ్వరం వేమాకల్ గ్రామంలోని ప్రజలకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మల్లేశ్వరము హైలాండ్ పెద్దగుట్ట పైన నిర్మాణం పనులు జరుగుతున్న క్యాటేజీలకు.రూ48. కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసింది. చుట్టముట్టు సముద్రము మధ్యలో ఐలాండ్ పైన క్యాటేజీలు నిర్మించిన తర్వాత ఇట్టి అందాలు చాలా అందంగా కనబడుతాయి హైలాండ్ పెద్దగుట్టను టూరిజంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించి అటు రాయలసీమ ప్రాంతం ఎటు తెలంగాణ ప్రాంతం మధ్యలో హైలాండ్ పెద్దగుట్ట పైన ఉన్న క్యాటేజీలను చూస్తూ ఉంటే ప్రకృతి చాలా అందంగా ఉంటుంది కాబట్టి వచ్చిపోయే



టూరిస్టులకు చుట్టుపట్టు పక్కల సముద్రాన్ని చూస్తూ ప్రకృతి వాతావరణం అందాలను చూడడానికి వచ్చిన టూరిస్టులకు ఎంతో సంతోషంగా తిలకిస్తారు, అనంతరం ఇక్కడ ఒక దేవస్థానానికి పురాణం అర్దేశ్వర లింగేశ్వర స్వామి దేవాలయము మల్లేశ్వరములో పేరు ప్రతిష్టలు చెందినవి అని పురాణాలలో చెబుతారు ఇక్కడ ఇంకో విశేషం సప్త నదులు కలిసే సంగమేశ్వరము అంటే మల్లేశ్వరము దగ్గర సప్త నదులు కలిసే అవకాశము అందువలన ఇక్కడికి వచ్చే వివిధ రాష్ట్రాల నుంచి టూరిస్టులకు చూడడానికి దేవాలయము ప్రకృతి వాతావరణం వచ్చిపోయే టూరిస్టులకు ఎంతో సంతోషాన్ని అందిస్తుందని స్థానిక ప్రజల అభిప్రాయాలు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండు గట్ల మధ్యన వంతెన చేపట్టేందుకు శంకుస్థాపన చేసిన స్థలం కొల్లాపూర్ అక్కడి నుండి మల్లేశ్వరం సర్కిల్లో కృష్ణా నదిపై ఐకాన్ కేబుల్ వంతెన బిర్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాయలసీమ ప్రాంత ప్రజలు తెలంగాణ ప్రాంత ప్రజలు హైలాండ్ పెద్ద గుట్ట పైన జరుగుతున్న కేటీజీల పనులను అది చూడడానికి పడవల ద్వారా తిలకిస్తారు. ఐకాన్ కేబుల్ బిర్జి వంతెన మల్లేశ్వరం చివరిలో ఉన్నందున బ్రిడ్జికి దగ్గరలో ఉన్న భూములు రేట్లు డిమాండ్ పెరిగాయి పట్టా ఉన్న భూమి ఒక ఎకరా ధర 70 లక్షల దాకా పలుకుతున్నది పట్టాలేనివి పరం పోగు లవని భూమి ధర ఎకరా 30 లేక 40 లక్షలుగా మార్కెట్లో ధరలు. అనంతరం జాతీయ రహదారి జంక్షన్ ఏర్పాటు చేసే అవకాశాలు ఎక్కువగా మల్లేశ్వరం రైతు వాల్మీకి బోయ అడివి అన్న చేను పైన జంక్షన్ ఏర్పాటు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి అనంతరశీ జంక్షన్ నుండి వయా పెబ్బేరు డబల్ రోడ్డు సర్వేలు కొనసాగాయి పెంట్లవెల్లి రైతుల భూములు మల్లేశ్వరం రైతుల భూములు యంగంపల్లి తండా రైతుల భూములకు కోట్ల రూపాయలతో ఎకరాలకు పలికే అవకాశాలు సాంకేతికాలు కనబడుతున్నాయి, అనంతరం ఐకాన్ కేబుల్ బ్రిడ్జి సమీపంలో ఉన్న గ్రామాల రూపురేఖలు మారిపోతాయి. రియల్ ఎస్టేట్ బిజినెస్ పరిశ్రమలు ఎక్కువగా అభివృద్ధి దిశగా మొదలు పెడుతున్న తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుకు ఉపాధి ఉండే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి అని తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు. సోమశిల క్యాటజీలకంటే మల్లేశ్వరం క్యాటేజీలకు ఎక్కువ టూరిస్టులు వచ్చే అవకాశాలు కనబడు తున్నాయి చుట్టు సముద్రము మధ్యలో హైలాండ్ను చూడడానికి రెండు కళ్ళు సరిపోవు అంత అంగరంగ వైభోగంగా మారబోతున్న మల్లేశ్వరం రూపురేఖలు.

# ఊరూరా పుట్ట గొడుగుల్లా బెల్టు షాపులు



మండలములో, బుదేర,మునిపల్లి, తాటి పల్లి గ్రామాల్లో వైన్సులున్నాయి.ఇక్కడి నుంచి మండల పరిధిలోని 30 గ్రామాలకు ఆటోలు, బైకుల పైన తరలిస్తున్నట్లు తెలుస్తుంది.అధికదరలకు గ్రామాల్లో ప్రజలకు వ్యాపారులు అమ్ముతున్నారని ప్రజలు చెపుతున్నారు.గ్రామాల్లో మద్యము ప్రజలకు అందుబాటులో దొరుకుతున్నదున ప్రజలు మద్యం త్రాగటానికి ఎక్కువ అలవాటు పడుతున్నారని మహిళలు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు.కుటుంబాల్లో తరచూ గొడవలు పెరుగుతున్నాయని,అప్పులు చేస్తున్నారని అంటున్నారు.సంసారాలు కూలుతున్నాయని,ప్రశ్నిస్తే అరాచకాలు,అల్లర్లు చేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కండ్ల ముందే ఇంత అన్యాయం జరుగుతున్నప్పటికీ అరికట్టే వారు లేకపోవటం ఆశ్చర్యమేస్తుంది అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లో వ్యవసాయ భూములు అమ్ముకోవడానికి ప్రధాన కారణం తాగుడుకు తమ భర్తలు బానిసలు కావటము మూలంగా అప్పులు చేస్తున్నారని అంటున్నారు. పిల్లలపైన కుటుంబము పైన బాధ్యత లేకుండా పోతుందని వాపోతున్నారు.సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాల్లో మద్యం అమ్మకుండా చూడాలని ,బెల్ట్ షాపులను అరికట్టాలని ప్రభుత్వాన్ని మహిళలు కోరుతున్నారు.

# గోల్కొండలో అట్టహాసంగా ప్రారంభమైన హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్





**కొల్లాపూర్ జనవరి 16 ప్రజా జ్యోతి**

చారిత్రక గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ క్లబ్ వేదికగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ అట్టహాసంగా ప్రారంభమైంది పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ వేడుకలకు శ్రీకారం చుట్టారు ప్రారంభోత్సవం అనంతరం మంత్రి స్వయంగా హాట్ ఎయిర్ బెలూన్లో విహరించి సందడి చేశారు ఆకాశ మార్గంలో సుమారు గంటన్నర సేపు 13 కిలోమీటర్లు విహరించారు హైదరాబాద్ గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ క్లబ్ నుంచి ప్రారంభమైన హాట్ ఎయిర్ బలూన్ అప్పాజి గూడ శివారులో దిగింది.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ. తెలంగాణ పర్యాటక రంగంలో ఇదొక కొత్త అధ్యాయమని మంత్రి అభివర్ణించారు వినూత్న ఆలోచనలకు తెలంగాణ వేదిక అని చాటిచెప్పడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు ఒకవైపు ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ల ద్వారా తెలంగాణ సంస్కృతి సంప్రదాయం మరియు ఆతిథ్యాన్ని చాటుతుండగా మరోవైపు హాట్ ఎయిర్ బెలూన్ డ్రోన్ ఫెస్టివఅబశ్రీశ్రీల్ల ద్వారా ఆధునిక సాంకేతికతను భవిష్యత్తు దృక్పథాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నామని తెలిపారు.డెస్టినేషన్ తెలంగాణ ప్రపంచ పర్యాటక కేంద్రంగా తెలంగాణలోని సహజ సౌందర్యాన్ని చారిత్రక వారసత్వాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు డెస్టినేషన్ తెలంగాణ అనే బ్రాండ్ను బలోపేతం చేస్తూ కేవలం దేశీయ పర్యాటకులనే కాకుండా విదేశీ పర్యాటకులను కూడా ఆకర్షించేలా ఇటువంటి సాహసోపేత క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు పర్యాటకులు కేవలం సందర్శించడమే కాకుండా ఒక గొప్ప అనుభూతిని పొందేలా వినూత్న కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పర్యాటక విధానం ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామఅబశ్రీశ్రీని ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షిస్తూ భాగస్వామ్య పద్ధతిలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు నాణ్యమైన సేవలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు ఈ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి ఆదాయ మార్గాలను పెంచడమే లక్ష్యమన్నారు.

ఇదొక అద్భుత అనుభూతి సంప్రదాయానికి గౌరవం సాంకేతికతకు స్వాగతం పలుకుతూ పర్యాటక రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతాం నేడు ఆకాశంలో ఎగురుతున్న ఈ బెలూన్లు తెలంగాణ పర్యాటక



రంగం ప్రపంచ స్థాయి ఎత్తులకు చేరుకోబోతోంది అనడానికి నిదర్శనం అని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులు, యువత, పిల్లలందరికీ ఈ ఫెస్టివల్ ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని, ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



# బ్యాడ్మింటన్, ముగ్గుల పోటీల విజేతలకు నగదు బహుమతులు




**చిన్నంబావి, జనవరి 16 (ప్రజాజ్యోతి)**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చిన్నంబావి మండల కేంద్రంలోని వెలటూర్ గ్రామంలో శ్రీ ప్రహర్ష దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్, ముగ్గుల పోటీలు గ్రామంలో పండుగ సందడిని మరింత పెంచాయి. గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలు ప్రజల్లో ఉత్సాహం, ఐక్యతను చాటుకున్నాయి.ఈ పోటీల్లో గ్రామానికి చెందిన మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం ఈ కార్యక్రమాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంక్రాంతి సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతి ఇంటి ముందు వేసిన రంగురంగుల ముగ్గులు గ్రామాన్ని పండుగ కళతో ముస్తాబు చేశాయి. వివిధ ఆకృతులు, దేవతా రూపాలు, పంటల సంకేతాలు కలిగిన ముగ్గులు వీక్షకులను ఆకట్టుకున్నాయి.

బ్యాడ్మింటన్ పోటీలను సత్సంబంధాలు, క్రీడాస్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. యువత ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని క్రీడల్లో తమ నైపుణ్యాన్ని చూపించారు. పోటీలు ఉత్కంఠభరితంగా సాగడంతో ప్రేక్షకులు చప్పట్లతో ప్రోత్సహించారు.ఈ సందర్భంగా శ్రీ ప్రహర్ష దేవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ పండుగల ప్రాధాన్యతను నిలుపుకోవడంతో పాటు మహిళల్లో దాగి ఉన్న కళాత్మకత, యువతలోని క్రీడాస్ఫూర్తిని వెలికి తీయడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని అన్నారు. మహిళలకు ఆత్మవిశ్వాసం పెంచేలా, గ్రామంలో ఐక్యతను బలపరిచేలా ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు.బ్యాడ్మింటన్ పోటీల్లో తిరుమలేష్, శానమోని మద్దిలేటి, పోషమోని గంగాధర్, దేవకుమార్, పురుషోత్తం జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి రూ.4,000 గెలుచుకోగా, సురేష్, ప్రకాష్, ఆనంద్, కామిరెడ్డి గంగాధర్, శానమోని రాజేష్ జట్టు రెండో బహుమతి రూ.2,000 సొంతం చేసుకుంది.ముగ్గుల పోటీల్లో సుష్మా తన ప్రత్యేక శైలితో తీర్చిదిద్దిన ముగ్గుతో మొదటి బహుమతి రూ.2,000 దక్కించుకోగా, శ్వేత రెండో బహుమతి రూ.1,000 సాధించారు. విజేతలకు ట్రస్ట్ ప్రతినిధులు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తో పాటు కురువ మధుసూదన్ చేతులమీదుగా మొదటి బహుమతి అందజేశారు రెండో బహుమతి చెల్లపాడు సర్పంచ్ కోటకొండ పెద్ద నరసింహ అందజేశారు ఓబీసీ కార్యనిర్వాహన అధ్యక్షులు మేకల చెన్నయ్య పాల్గొన్న సుమారు 30 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేయగా, గ్రామ పెద్దలు, మహిళా సభ్యులు, యువకులు, ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలు గ్రామంలో సాంస్కృతిక ఉత్సాహాన్ని మరింత పెంచినట్లు పలువురు పేర్కొన్నారు.

# రాయికోడు గ్రామ నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం



**నర్వ జనవరి 16. ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడు గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మందీపుల గోపాల్ రెడ్డి కుమారులు యం హర్షవర్ధన్ రెడ్డి, యం కుర్మ రెడ్డి లు గురువారం మకర సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ పెద్దల తో కలిసి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద పూలమాలలుశాలువాలతో ఘనంగా సన్మానించారు.ఎన్నికైన ప్రజాప్రతినిధులకు స్వీట్లు అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం లోని సమస్యలను పార్టీలకతీతంగా ప్రజలందరిని కలుపుకొని పని చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు.గ్రామ అభివృద్ధి విషయంలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ శశికళ రవికుమార్,ఉప సర్పంచ్ మ్యాథరి గోపాల్ వార్డు సభ్యులు రమేష్ ,గడ్డమీద శీను,పుల్లారి రాజు,జయలక్ష్మి రామాంజనేయులు గౌడ్,సూరం జయశ్రీ నాగేష్,మ్యాథరి వెంకటేశ్వరి ఆనంద్,మ్యాతరి మంజుల చెన్నప్ప,నౌసు నర్సింలు,మ్యాథరి అంజనేయులు తో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో ఆయుర్వేదం ఆర్గనైజర్ వైపు రోగులు మలవాల్సి వస్తుంది

## నిజం ఆయుర్వేదం మందు వాడినవారు రోగాల నుండి విముక్తి పొందినారు చరిత్ర సృష్టించిన 6 సంవత్సరాలు బెనిఫిట్స్ వెల్‌నెస్ బేమిసాల్

**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 16:**

గద్వాల జిల్లా ఫౌండర్ మహేష్ మాట్లాడుతూ..ఆయుర్వేదం ఆర్గనైజర్ అనే కంపెనీ ప్రారంభించి 6 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ రోజు కేవలం ఒక తేదీ మాత్రమే కాదు కలల విజయోత్సవ దినం బెనిఫిట్స్ వెల్‌నెస్ యొక్క మొదటి ప్రోడక్ట్‌తన 6 సంవత్సరాల అద్భుతమైన చారిత్రక ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది.50 లక్షలకుపైగా సంతోషకర కుటుంబాలు లక్షలాది డిస్ట్రిబ్యూటర్ల నమ్మకం, కష్టం,అంకితభావం ఎప్పుడూ ఆగని, ఎప్పుడూ వంగని శక్తివంతమైన సిస్టమ్ బెనిఫిట్స్ వెల్‌నెస్ నమ్మకం,శక్తి,ఫలితం 100% డిస్ట్రిబ్యూటర్ ఫ్రెండ్లీ కంపెనీశక్తివంతమైన ప్లాన్ శ్రమకు పూర్తి ఫలితం 6 సంవత్సరాల బలమైన, స్థిరమైన మేనేజ్‌మెంట్

ఫలితాలపై దృష్టి పెట్టిన పవర్‌ఫుల్ ప్రోడక్ట్స్ నిన్న సందేహించినవారౌ నేడు చూస్తున్నారునిన్న చేరినవారునేడు లీడర్లు నేడు చేరేవారే రేపటి చరిత్రను రాస్తారు.ఇది కేవలం సెలబ్రేషన్ కాదుఇది రాబోయే విజయ తుఫాన్‌కు ఆరంభం కల పెద్దదైతే దారి బెనిఫిట్స్ వెల్‌నెస్




విజయం ఖాయం కావాలంటే ఈరోజే నిర్ణయం తీసుకోండి అని జోగులాంబ గద్వాల జిల్లా ఫౌండర్ లీడర్ మహేష్ అన్నారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ ప్రిన్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గిరిబాబు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం ఆయుర్వేదం వైపు మల్లాలని శుభాకాంక్షలు తెలియజేశారు పాస్టర్ బెనర్ రాస్, చంద్రశేఖర్,హనీఫ్,ప్రేమ్ కుమార్,ఎం దేవన్న, హనుమన్న, కిరణ్ కుమార్,క్రాంతి కుమార్, నరేందర్,హారిక,బుజ్జి, రాజు,తదితరులు హాజరై బెనిఫిట్ వెల్నెస్ ఆరు వసంతాలు అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో నూతన ల్యాబ్ టెక్నీషియన్ల రిపోర్టింగ్

గద్వాల జనవరి16(ప్రజా జ్యోతి డివిజన్):నూతనంగా ఎంపికైన ల్యాబ్ టెక్నీషియన్లు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రిపోర్ట్ చేశారు.ఈ సందర్భంగా ఎంపికైన ల్యాబ్ టెక్నీషియన్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.సంధ్యా కిరణ్ మైని కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, మొత్తం 05 మంది ల్యాబ్ టెక్నీషియన్లు రిపోర్ట్ చేసినట్లు తెలిపారు.వీరిలో ఒక్కొక్కరిని ఇటిక్యాల,ధరూరు,క్యాతురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో,అలాగే పీ.పీ.యూనిట్, డీఎంహెచ్ఓ కార్యాలయంలో విధుల్లో నియమిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.ప్రసూనా రాణి,కార్యాలయ వైద్య సిబ్బంది కే.మధుసూదన్ రెడ్డి,జె.తిరుమలేష్ రెడ్డి,టి.వరలక్ష్మి,రామాంజనేయులు,నరసయ్య పాల్గొన్నారు.




# డాక్టర్ లావణ్య కుటుంబానికి సహాయం చేసిన పూడూరు గ్రామ పెద్దలు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 16:**

మానవపాడు మండలం జల్లాపురం గ్రామ నివాసి డాక్టర్ లావణ్య ప్రేమ పేరుతో మోసపోయి మరణించడంతో ఆ కుటుంబాన్ని శుక్రవారం రోజున పూడూరు గ్రామ అంబేద్కర్ సంఘం తరపున మరియు గ్రామ పెద్దలు పరామర్శించి 10000/ రూపాయల సహాయం అందించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ..డాక్టర్ లావణ్య మరణించడం చాలా బాధాకరమైన విషయం తల్లిదండ్రులు ఎంతో కష్టపడి లావణ్యను చదివించినప్పటికీ లావణ్య తల్లిదండ్రుల యొక్క ఆశయాలను గుర్తుంచుకోలేక ప్రేమ పేరుతో మోసపోయి ఆత్మహత్య చేసుకొని మరణించడం చాలా బాధాకరంగా ఉంది ఇలాంటి సంఘటనలు జరగకూడదు అంటే ఆడపిల్లలు చాలా జాగ్రత్తగాఉండాలి.ఇలా ప్రేమ పేరుతో మోసపోయి ఆత్మహత్య చేసుకోకూడదు అని అంతే మాత్రం కాకుండా ప్రదీప్ తేజ డాక్టర్ లావణ్య మరణానికి కారకుడైనటువంటి వ్యక్తిని ఉరితీయాలని వారు మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో అయ్యన్న, ఆనందరావు,ఏ.సుధాకర్, రమేష్,బుచ్చన్న, సుందరాజు,ఆశన్న, లక్ష్మన్న,బిసన్న,ఏసన్న, బోయాజ్,వీరన్న,బీసన్న,బాబు తదితరులు పాల్గొన్నారు.

**లావణ్య కుటుంబానికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తిరుపతయ్య**

అలంపూర్ డాక్టర్ లావణ్య కుటుంబానికి సంతాపం తెలిపిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం జిల్లాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుమార్తె డాక్టర్ బి.లావణ్య గత కొద్ది రోజుల క్రితం ప్రేమ వైఫల్యం కారణంగా ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది.అట్టి విషయాన్ని తెలుసుకున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ శుక్రవారం రోజున వారి ఇంటికి వెళ్ళి యువతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యంగా ఉండాలంటూ లావణ్య చావుకి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరి వెంట జల్లాపురం గ్రామ సర్పంచ్ నందిని వజ్ర, గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య మరియు మానవపాడు మండల అధ్యక్షుడు జగన్మోహన్ నాయుడు, జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్,ఎమ్మార్పీఎస్ నాయకులు జయరాజు, మరియు జల్లాపురం శ్రీనివాసు,ఎర్రవెల్లి మండల అధ్యక్షుడు పుటాన్ దొడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముని పల్లి చౌరస్తా నుండి చిన్న చెల్మెడ ,బోడపల్లి గ్రామాల వరకు వెళ్ళే రోడ్డును బాగు చేయాలి

**గత 15 సంవత్సరాలనుండి నరకము అనుభవిస్తున్నాము**

**పట్టించుకోని లీడర్లు.బిఅధికారులు**

**తీవ్రంగా విమర్శిస్తున్న ప్రజలు**



**మునిపల్లి, జనవరి 16(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రమైన ముని పల్లి చౌరస్తా నుండి. ఖమ్మంపల్లి,చిన్న చెల్మెడ, బోడపల్లి గ్రామము వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమయింది. సుమారు 25 సంవత్సరాలక్రిందట వేసిన రోడ్డు కేవలం మూడు,నాలుగు సంవత్సరాలు కూడా నాణ్యతగా లేకుండా పోయిందని ఈ ప్రాంత ప్రజలు చెపుతున్నారు.అప్పటి నుండిఈ గ్రామాలకు సంబంధించిన రోడ్డు బీటీ పూర్తిగా గుంటలమయమైంది.మునిపల్లి చౌరస్తా నుండి ఖమ్మం పల్లి గ్రామము వరకు వెళ్ళే రోడ్డును పూర్తిగా ముంచేసి ప్రస్తుతం ఎత్తు పెంచేలా మొరం మట్టితో లేవల్ చేసి వదిలేశారు. సుమారు గత 15 సంవత్సరాలనుండి ఈ రోడ్డు మార్గంలో ఏర్పడిన గుంతల కారణంగా ప్రజలు అనేక ప్రయాణ సమస్యలు ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి.పాలకులు మారుతున్నారు. పత్రికల్లో వార్తలు వచ్చినవుడు,వర్షాకాలంలో వర్షాలు కురిసే సమయాల్లో మాత్రమే రోడ్డుపైన ఏర్పడ్డ గుంతల్లో రేగడి మట్టి మొర ము వేస్తున్నారు తప్పా శాశ్వత రోడ్డు నిర్మాణము పనులు చేపట్టటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.వర్షాకాలంలో వర్షాలు కురిసిన ప్పుడు రోడ్డు మీద ఉన్న గుంతల కారణంగా వర్షం నీరు నిలిచి రోడ్డు, గుంత,ఎక్కడుందో తెలియని పరిస్థితి ఉందని ప్రజలు అంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణ రాకపోకలు కష్టంగా సాగుతున్నాయని చెపుతున్నారు.వాహనాలు తరచూ రిపేర్లు వస్తున్నాయని వాహనదారులు చెపుతున్నారు.ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు.ప్రస్తుతము ఖమ్మం పల్లి గ్రామము నుండి మునిపల్లి చౌరస్తా వరకు వేసిన మట్టి , మొరము కారణంగా దుమ్ము లేస్తుందని ,ప్రయాణికుల పైకి వస్తుందని ప్రజలు చెపుతున్నారు. సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు ,స్పందించి ఈ రోడ్డు ను తారు రోడ్డు గా చేయాలని, ప్రయాణ సమస్యలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు .

# ఖాజీపూర్ టోర్నమెంట్‌లో కేపీఎల్ అవెంజర్స్ జట్టు ఘన విజయం

ట్రోఫీ అందజేసిన గ్రామ సర్పంచ్ యం.సాయప్ప





**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి16:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో కేపీఎల్ అవెంజర్స్ జట్టు మరియు పవర్ ఈటర్స్ జట్లు తలపడగా,కేపీఎల్ అవెంజర్స్ జట్టు ఘన విజయాన్ని సాధించింది.ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో అవెంజర్స్ జట్టు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి ప్రత్యర్థి జట్టును ఓడించి ప్రేక్షకుల ప్రశంసలు పొందింది.మ్యాచ్ అంతటా జట్టు సభ్యులు సమిష్టిగా ఆడుతూ క్రమశిక్షణ,పట్టుదలతో తమ ఆటతీరును ప్రదర్శించారు.గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఈ టోర్నమెంట్ ఎంతో ఉపయోగకరంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా గెలుపొందిన జట్టుకు గ్రామ సర్పంచ్ యం.సాయప్ప ట్రోఫీ అందజేసి అభినందించారు.మొదటి బహుమతిగా రూ.5,555లను సర్పంచ్ సాయప్ప అందజేయగా,రెండవ బహుమతిగా రూ.3,333లను ఉపసర్పంచ్ భీమమ్మ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు విజేత జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు నియమ భద్రతలు పాటించండి క్షేమంగా ఇంటికి వెళ్ళండి

**- ఎస్ఐ, ఎ నాగరాజు**

**-నిబంధనలు పాటించకపోతే కష్టాలు నష్టాలు తప్పవు.**

**-ఎస్ ఐ. ఎ.నాగరాజు**



**చిన్నంబావి,జనవరి 16 (ప్రజాజ్యోతి)**

రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం. నిర్వహించారు చిన్నంబావి మండలం పరిధిలోని మియాపూర్ గ్రామంలో వాహనదారులతో గ్రామస్తుల సమావేశం ఏర్పాటు రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా వాహనాదారులకు రహదారి భద్రత ఎంత ముఖ్యమో వివరించారు మోటార్ వాహనాలు నడుపుతున్న సమయంలో రోడ్డు నియమాలను పాటించకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు వాటి వల్ల ప్రాణ నష్టం జరుగుతున్న విషయాలను అవగాహన కల్పించారు మద్యం సేమించి వాహనాలు నడపకూడదని. అతివేగాని నియంత్రించుకోవాలని. హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు మొబైల్ ఫోన్ వినియోగించకుండా వాహనాలు నడపాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణతో ప్రతి వాహనదారి బాధ్యత ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులశీదరితో రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే విధంగా వాహనాలు నడపాలి కోరారు ఈ కార్యక్రమం ద్వారా రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొశీదించి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓడే ఆంజనేయులు, ఉపసర్పంచ్ ప్రమీల, కాంగ్రెస్ నాయకులు జ్యోతి గౌడు, డబుల్ మల్లయ్య, అల్లిపిరు, ఓడే బీరయ్య, ఓడే పరమేశు, బుక్‌కీపర్ శివయ్యతో పాటు గ్రామ రైతులు, యువకులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అవగాహన

**చిన్నంబావి మండల ఎస్ఐ. ఎ నాగరాజు**

**చిన్నంబావి, జనవరి 16 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద మారూర్, చిన్న మారుర్, పెద్ద దగడ, గ్రామ పంచాయితీ.కార్యాలయంలో రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటిస్తూ క్షేమంగా ఇంటికి వెళ్లాలని చిన్నంబావి మండల ఎస్సై. ఎ నాగరాజు సూచించారు శుక్రవారం పెద్ద మారూర్, చిన్న మారుర్, పెద్ద దగడ గ్రామ పంచాయతీలో రోడ్డు భద్రత నియమాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ ధరించాలని కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని వాహన పత్రాలు ఆర్ సి,ఇన్సూరెన్స్ లైసెన్స్ వెంట ఉండాలని మద్యం సేమించి వాహ్వానం నడతనడపరాదని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ భర్త కె.లక్ష్మయ్య, ఉపసర్పంచ్ ఎం. నరేష్ యాదవ్, వార్డ్ సభ్యులు గ్రామస్తులు కే. ఎల్లయ్య, వెంకటరాముడు, లోకేష్, నరేష్‌తో చిన్న మారు గ్రామ సర్పంచ్ శంకర్ ఉప సర్పంచ్ భాష. కిరణ్ కుమార్ . జనార్ధన్ గౌడ్. శ్రీరాములు .అలీ పీరు తిరుమలేష్ .ఇంతియాజ్ .విష్ణు .కాసిం. కాజా. గ్రామ వార్డు నెంబర్లు గ్రామం రైతులు యువత పాల్గొన్నారు.





# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి.

**అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో**

**మహిళలకు ముగ్గుల పోటీలు.**

**మీసాల రామన్న - తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు.**

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్ మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు, ప్రతి ఒక్కరూ మహిళలను ప్రోత్సహించాలని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు, అక్షయ్ డబ్బింగ్ స్టూడియో, రికార్డింగ్ స్టూడియో అధినేత, మీసాల రామన్న తెలిపారు. వీపనగండ్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, సంక్రాంతి పండుగ సందర్భంగా, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీపనగండ్ల గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ వెంకటేష్, యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు కృష్ణయ్య, మీసాల రామన్న, కాంగ్రెస్ పార్టీ 4వ వార్డు సభ్యులు మీసాల నారాయణ, 6వ వార్డు సభ్యులు గడ్డమీద ఎల్లమ్మ, 7వ వార్డు సభ్యులు మీసాల జయమ్మ, లను అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డల రాముడు, సభ్యులు దయ్యపు మధు, రాజు, గడ్డల రవీందర్ మరియు, సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులను అందజేసినట్టు తెలిపారు. పాల్గొన్న ప్రతి మహిళ అమరులకు ప్రోత్సాహక బహుమతులను అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

